మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 14 సంచిక :25 ఎడిటర్: గొడిశాల సోమయ్య సోమవారం 30-06-2025 పేజీలు :8 వెల : 3 రూ

# ఇప్పుడు ఆయన ఎవరివాడు..?

## కాంగ్రెస్-బీజేపీ మధ్య క్రెడిట్ వార్..!



మాజీ పార్లమెంటు సభ్యులు, మాజీ మంత్రి, దివంగత నేత ధర్మపురి శ్రీనివాస్..తెలంగాణ రాజకీయాల్లో చక్రం తిప్పిన నేత, కాంగ్రెస్ పార్టీలో దీర్ఘకాలం పనిచేసి, మూడు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా ఎన్నికయ్యారు. టీఆర్ఎస్ ఆవిర్భావంలో కీలక పాత్ర పోషించిన శ్రీనివాస్, తర్వాత కాంగ్రెస్‌లోకి వెళ్లారు. 2021లో బీజేపీలో చేరినా యాక్టివ్ పాలిటిక్స్‌కు దూరంగానే ఉన్నారు. తర్వాత కాంగ్రెస్‌లోకి మారారు. తర్వాత వెంటనే రాజీనామా చేశారు. ఇప్పుడాయన ఎవరివాడు.. అన్నదానిపై కాంగ్రెస్ బీజేపీ మధ్య క్రెడిట్ వార్ నడుస్తోంది.డీఎస్ వర్ధంతి సందర్భంగా నిజామాబాద్‌లో డీఎస్ విగ్రహావిష్కరణ జరిగింది. కేంద్రమంత్రి, బీజేపీ లీడర్ అమిత్ షా డీఎస్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. డీఎస్ తమ పార్టీకి చెందినవారేనని బీజేపీ నేతలు చెప్పుకొస్తున్నారు. చనిపోయేముందు కాంగ్రెస్‌లో చేరినా.. వెంటనే రాజీనామా చేశారని, ఆయనకు కాంగ్రెస్‌లో ఉండటం ఇష్టం లేకనే ఆపార్టీ నుంచి బయటకు వచ్చాశారంటోంది కమలం. డీఎస్ విగ్రహాన్ని ఆవిష్కరించే అర్హత తమ పార్టీకే ఉందన్నది బీజేపీ వాదన. మరోవైపు డీఎస్ విగ్రహ ఏర్పాటు స్వాగతిస్తున్నా.. బీజేపీ నేతలు ఆవిష్కరించడంపై కాంగ్రెస్‌లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. డీఎస్ తమ పార్టీ నాయకుడు కాబట్టే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విగ్రహానికి స్థలం కేటాయించారని, డీఎస్.. చనిపోయేవరకు కాంగ్రెస్‌వాదిగానే ఉన్నారని.. బీజేపీ సిద్ధాంతాలను తీవ్రంగా వ్యతిరేకించిన నేతల్లో డీఎస్ ఒకరని.. అలాంటి నేత విగ్రహాన్ని బీజేపీనేతలే ఆవిష్కరించడం బాధాకరమంటోంది కాంగ్రెస్.

# మిల్లెట్ బిస్కెట్ల తయారీ..

## భద్రాద్రి ఆదివాసి మహిళలకు ప్రధాని మోదీ అభినందన..!



మిల్లెట్ బిస్కెట్లు తయారు చేస్తున్న తెలంగాణలోని భద్రాచలం ప్రాంత మహిళలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. భద్రాచలంలోని ఆదివాసి మహిళలు 'భద్రాద్రి మిల్లెట్ మ్యాజిక్' పేరిట బిస్కెట్లు తయారు చేస్తున్నారని.. అవి హైదరాబాద్ నుంచి లండన్‌కు కూడా ఎగుమతి అవుతున్నాయని వెల్లడించారు. అంతేకాకుండా ఈ మహిళలే మూడు నెలల్లో 40,000 శానిటరీ నాప్కిన్లను తయారు చేసి విక్రయించిన విషయాన్ని మోదీ గుర్తు చేశారు.భారత జనాభాలో 64 శాతం కన్నా ఎక్కువ మంది దాదాపు 95 కోట్లమంది ఏదో ఒక సామాజిక రక్షణ పథకంతో లబ్ధి పొందుతున్నట్లు అంతర్జాతీయ కార్మికసంస్థ తెలిపిందని ప్రధాని మోదీ వివరించారు. 2015లో సామాజిక రక్షణ ఫలాలు కేవలం 25 కోట్ల మందికి అందేవని గుర్తుచేశారు. శాశ్వత అంధత్వానికి దారితీసే ట్రాకోమా వ్యాధి నుంచి భారత్ పూర్తిగా విముక్తి పొందినట్లు అంతర్జాతీయ ఆరోగ్య సంస్థ-%ఔమా% నిర్ధరించిందని 123వ మన్‌కీబాత్ ఎపిసోడ్‌లో మోదీ తెలిపారు. చాలాకాలం తర్వాత అమర్‌నాథ్ యాత్ర ప్రారంభమైందన్న ప్రధాని మోదీ, యాత్రికులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో ఎమర్జెన్సీకి 50 ఏళ్లు పూర్తవడాన్ని మన్‌కీ బాత్‌లో ప్రస్తావించిన ప్రధాని, ఎమర్జెన్సీపై పోరాడిన బాబూ జగ్జీవన్ రామ్ వంటి వారిని మనం స్మరించుకోవాలనీ అది రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి మనల్ని ప్రేరేపిస్తుందన్నారు.

# వారిని వదిలేది లేదు..

## కేంద్రమంత్రి అమిత్ షా సెన్సేషనల్ కామెంట్స్..



నిజామాబాద్‌లో కేంద్రమంత్రి అమిత్ షా పసుపు బోర్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 40 ఏళ్లుగా ఎదురుచూస్తున్న రైతుల కలను ప్రధాని మోదీ నెరవేర్చారని అన్నారు. పసుపు బోర్డు ఇక్కడికి రావడంలో రాష్ట్ర బీజేపీ ఎంపీల కృషి చాలా ఉందన్నారు. నిజామాబాద్ పసుపు ప్రపంచ మార్కెట్ లోకి వెళ్తుందని, పసుపు ధర పెరుగుతుందని, వ్యాపారాలు పెరుగుతాయని వ్యాఖ్యానించారు. మార్కెటింగ్, ఎక్స్‌పోర్ట్స్ ఆఫీస్ కూడా నిజామాబాద్‌లో ఉంటాయని, వివిధ దేశాలకు ఎగుమతి చేస్తామని పేర్కొన్నారు.ఈ క్రమంలోనే.. ఆపరేషన్ సిందూర్ గురించి ప్రస్తావించారు. పహల్గాం ఘటనకు ప్రతీకారంగా పాకిస్థాన్ మూకలకు బుద్ధి చెప్పామన్నారు. ఈ నేపథ్యంలోనే.. నక్సల్స్ ఆయుధాలు పక్కన పెట్టి లొంగిపోవడం మంచిదని సూచించారు. నక్సల్ కు వ్యతిరేకంగా పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. ఆయుధాలు పట్టిన వారిని వదిలేది లేదని హెచ్చరించారు. నక్సల్స్ కు మద్దతుగా మాట్లాడే వారు, వారి బాధిత కుటుంబాల పరిస్థితి తెలుసుకోవాలని అన్నారు. 2026 మార్చి చివరి వరకు నక్సల్స్ ను పూర్తిగా అంతమొందిస్తామన్నారు. రాష్ట్రంలో భారీ అవినీతి జరిగిందని, తెలంగాణ మొన్నటి వరకు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎం గా ఉందని, ఇప్పుడు రేవంత్ రెడ్డికి మారిందని అన్నారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం వస్తేనే అవినీతి అంతం అవుతుందని కేంద్ర మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు.

# అదే మా టార్గెట్..




ఆదివారం మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం ధ్వంసమైందని, కేంద్ర ప్రభుత్వ పథకాలను వైసీపీ ప్రభుత్వం పక్కదారి పట్టించిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో వ్యవస్థలను గాడిలో పెడుతూ, టీడీపీ, జనసేన, బీజేపీ సమన్వయంగా ముందుకెళ్తున్నామని తెలిపారు. ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. పనితీరు బాలా లేకుంటే ఉపేక్షించేది లేదని.. ఇక వాళ్లకు గుడ్‌బై చెప్పాల్సి వస్తుందని ఆయన అన్నారు.రాష్ట్ర విభజన సమయంలో ఎన్ని సమస్యలు ఎదురైనా నిలదొక్కుకున్నామని.. తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని నాశనం

2లో

# ఇద్దరి మధ్యే ప్రధాన పోటీ..!



తెలంగాణ బీజేపీ కొత్త అధ్యక్షుడి ఎన్నికపై దాదాపుగా క్లారిటీ వచ్చేసింది. ఇద్దరు నేతల మధ్యే ప్రధానంగా పోటీ నెలకొంది. మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్.. అధ్యక్ష పదవికి నామినేషన్ వేసే అవకాశం ఉందంటున్నాయి బీజేపీ వర్గాలు. వీళ్లిద్దరిలోనే ఒకరికి అధ్యక్ష పదవి దక్కవచ్చంటున్నాయి కాషాయ పార్టీ వర్గాలు. ఇక జులై 1న కొత్త అధ్యక్షుడి పేరు ప్రకటిస్తారు. జూలై 1న కొత్త అధ్యక్షుడి పేరు ప్రకటన ఉండబోతోందని బీజేపీ నేషనల్ ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్, ఎంపీ లక్ష్మణ్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో కొత్త అధ్యక్షుడిగా ఎవరికి పదవి దక్కబోతోందనే ఆసక్తి బీజేపీ వర్గాల్లో మొదలైంది.

అధ్యక్ష పదవి కోసం పార్టీలోని ముఖ్య నేతలంతా ఎవరి స్థాయిలో వాళ్లు ప్రయత్నాలు చేశారు. కానీ సుదీర్ఘ కసరత్తు, అనేక సమీకరణాలు, వడపోతల తర్వాత.. చివరగా రేసులో ఇద్దరే ఇద్దరు నేతలు మిగిలారు. వాళ్లే ధర్మపురి అర్వింద్, ఈటల రాజేందర్. వీళ్లిద్దరిలో ఎవరో ఒకరికి తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి ఖాయమని పార్టీలో చర్చ జరుగుతోంది. బయటికి చెప్పకపోయినప్పటికీ.. పార్టీలో ఇప్పటికే నిర్ణయం జరిగిపోయిందనీ.. ధర్మపురి అర్వింద్.. లేదా ఈటల రాజేందర్‌లో ఒకరికి పార్టీ పగ్గాలు దక్కబోతున్నాయనే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో బీజేపీ ఎంపీ లక్ష్మణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చే సామర్థ్యం ఉన్న నేతకే పార్టీ పగ్గాలు అప్పగిస్తామని ఎంపీ లక్ష్మణ్ ప్రకటించారు.

### పార్టీకి విధేయుడు ధర్మపురి అర్వింద్

పార్టీకి విధేయుడిగా ధర్మపురి అర్వింద్‌కు గుర్తింపు ఉంది. ఇక బీజేపీ అగ్రనేతలు మోదీ, అమిత్‌షాకు సన్నిహితుడిగాను ఆయన ముద్ర వేసుకున్నారు. తెలంగాణలో

2లో

# ఘనంగా గోల్కొండ బోనాల జాతర



తెలంగాణ సంస్కృతికి, అస్తిత్వానికి ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస బోనాల సందడి మొదలైంది. చారిత్రాత్మక గోల్కొండ కోట లో బోనాల సమర్పణ ప్రారంభమయ్యాయి. దీంతో ఆదివారం తెల్లవారుజామునుంచే భక్తులు గోల్కొండకు చేరుకుని ముక్కులు చెల్లించుకుంటున్నారు. ఈ సందర్భంగా గోల్కొండ కోట పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. గోల్కొండ బోనాల జాతర ఘనంగా కొనసాగుతోంది. రెండో పూజ ఆదివారం కావడంతో గోల్కొండ కోటకు భక్తుల తాకిడి పెరిగింది. దీంతో గోల్కొండ పరిసర ప్రాంతాలు సందడిగా మారాయి. సుదూర ప్రాంతాల

2లో

# అదే మా టార్గెట్..

చేసిందన్నారు. మళ్లీ తాయు అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని విధ్వంసం నుంచి వికాసం వైపు తీసుకెళ్తామని సీఎం అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం రాష్ట్ర సుపరిపాలనలో తొలి అడుగు వేశామని సీఎం అన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ.. వారి సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. చేసిన పనిని ప్రజలకు చెప్పడం ముఖ్యమని.. భవిష్యత్తులో ఏం చేస్తామో కూడా ప్రజలకు స్పష్టంగా వివరించాలని చంద్రబాబు అన్నారు. కేంద్రంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తోందని సీఎం చంద్రబాబు అన్నారు. అందులో భాగంగానే బడ్జెట్‌లో పోలవరం ప్రాజెక్టుకు రూ.15వేల నిధులు కేటాయించారని తెలిపారు. పోలవంతో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రాజెక్టులకు కేంద్రం నిధులు కేటాయించిందని తెలిపారు. ఈ క్రమంలోనే ఏడాదిన్నరలో పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. 2027 లోగానే ప్రాజెక్టును పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని తెలిపారు. స్టీల్‌ప్లాంట్‌కు కూడా కేంద్రం రూ.11,400 కోట్లు మంజూరు చేసిందని చంద్రబాబు తెలిపారు.

## ఇద్దరి మధ్యే ప్రధాన పోటీ..!

బలమైన మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన నేత. సూటిగా విమర్శలు చేయడంలో దిట్టగా పేరు తెచ్చుకున్నారు. మిగతా నేతల నుంచి పెద్దగా వ్యతిరేకత లేకపోవడం, బలమైన రాజకీయ నేపథ్యం ఆయనకు కలిసివచ్చే అంశాలుగా భావిస్తున్నారు. అయితే కుటుంబ నేపథ్యం కాంగ్రెస్ కావడం ఆయనకు కొంత మైనస్‌గా భావిస్తున్నారు. జిల్లాకే పరిమితం అవుతారని, రాష్ట్రవ్యాప్తంగా వ్యక్తిగత కేడర్ లేపోవడం, దూకుడుగా వ్యవహరించే మనస్తత్వం.. ఆయనకు నెగటివ్ అంశాలు అంటున్నాయి బీజేపీ వర్గాలు.బలమైన బీసీ నేతగా ఈటలకు గుర్తింపు

ఇక ఈటల రాజేందర్‌ను తీసుకుంటే.. తెలంగాణలో బలమైన బీసీ నేతగా ఆయనకు గుర్తింపు ఉంది. ఉద్యమ నాయకుడిగా ప్రజాదరణ ఉంది. రాష్ట్ర రాజకీయాలపై పూర్తి పట్టు ఉండడంతో పాటు ప్రత్యర్థి పార్టీల బలాబలాలపై అవగాహన ఉంది. పార్టీలో చేరినప్పుడు అధిష్టానం ఇచ్చిన హామీ కూడా ఆయనకు అనుకూలమైన అంశమే అంటున్నాయి కమలం వర్గాలు. సుదీర్ఘ రాజకీయ అనుభవంతో పాటు, తెలంగాణలో అత్యధిక జనాభా ఉన్న ముదిరాజ్ సామాజికవర్గ నేత కావడం ఆయనకు పాజిటివ్‌గా మారనుంది. అయితే వామపక్ష భావజాలం ఉన్న ఈటలను %=వా% నేతలు ఎంతవరకు అంగీకరిస్తారో చూడాలి. మొదటినుంచి బీజేపీలో లేకపోవడం కూడా ఆయనకు నెగటివ్ అంటున్నాయి కాషాయ వర్గాలు. ఇక ఎమ్మెల్యే రాజాసింగ్ కూడా అధ్యక్ష పదవిని ఆశిస్తున్నారు. నామినేషన్ వేయాలా వద్దా అనేదానిపై తర్వాత నిర్ణయించుకుంటానన్నారు ఆయన. ఇక ఈటల, ధర్మపురిలో ఎవరు టీ బీజేపీ చీఫ్ అవుతారో చూడాలి.

## ఘనంగా గోల్కొండ బోనాల జాతర

నుంచి వచ్చే భక్తుల కోసం ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. పోతురాజుల విన్యాసాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో గోల్కొండలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. ఈ నెల 26వ తేదీ గురువారం నుంచి ఆషాడ మాస బోనాల ఉత్సవాలు మొదలయ్యాయి. గోల్కొండ కోటలోని జగదాంబిక అమ్మవారికి తొలిబోనం సమర్పించడంతో బోనాల జాతర మొదలైంది. ప్రతి గురు, ఆదివారాల్లో భక్తులు అమ్మవారికి మొక్కులు సమర్పించనున్నారు. అమ్మవార్లకు 9 పూజలతో గోల్కొండ బోనాలు జరుగుతాయి. గోల్కొండ కోటలో నెలరోజుల పాటు బోనాల ఉత్సవాలు జరగనున్నాయి. గోల్కొండ కోటాలో మొదలైన బోనాలు జులై 24న తిరిగి గోల్కొండ కోటలో వేడుకలు ముగియనున్నాయి.

## వానలు కురవాలి వాన దేవుడా..

## చిన్నారుల కప్పతల్లి ఆట

**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో కాశ బోయిన రాజు,తాటి పెల్లి నిక్షిత్, నందన్ ,దొంటీక రాజేష్ ,కాశ బోయిన సాయి పల్లవి ఈ సందర్భంగా రోకలికి కట్టిన వస్త్రంతో కప్పను ఉంచి ఇల్లులుగా తిరగగా మహిళలు బిందెలతో నీళ్లు తెచ్చి కప్పతల్లి తడిసేలా నీళ్లు పోయడంతోపాటు చిన్నారులపై నీళు పోశారు. చిన్నారులు వాన దేవుడో వానదేవుడు వానలు కురవాలి వాన దేవుడా అంటూ పాటలు పాడారు. కప్పతల్లికి నీళ్లు పోస్తే వానదేవుడు కరుణించి వర్షాలు కురిపిస్తాడని చిన్నారులు కప్పతల్లి ఆటలతోనైనా వర్షాలు పడాలని పంటలు పండాలని కప్పతల్లి ఆటలు ఆడడం కనిపించింది.



## సాలయ్య మృతదేహానికి నివాళులర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త ఉప్పుల సాలయ్య ఆదివారం మధ్యాహ్నం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మృతి చెందిన సాలయ్య మృతదేహానికి నివాళులర్పించి . వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏల సుందర్, కొల్లూరు సోమయ్య, చింత యాదగిరి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు,పాల్గొన్నారు.



# జన సేవాదళ్ ఆధ్వర్యంలో చేయూత



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి) :** జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయాలతో సేవే లక్ష్యంగా వందలాది పవన్ కళ్యాణ్ అభిమానులతో ఏర్పడిన జనసేవాదళ్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీకాకుళం జిల్లా కి చెందిన అనిల్ కుమార్ కి హార్ట్ ఆపరేషన్ నిమిత్తం కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ చేతుల మీదుగా పేషెంట్ అనిల్ కి (యశోద హాస్పిటల్ – హైటెక్ సిటీ) లో జనసేవాదళ్ గ్రూపు నుండి 20,000 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ నాయకులు సలాది శంకర్, కలిగినీడి ప్రసాద్, తుట్టుపు లోవరాజు, సుంకర సాయి, మెండా వెంకట్, కాకులపాటి సుబ్రహ్మణ్యం, పులగం సుబ్బు పాల్గొనడం జరిగింది.

## మొబైల్ కు దూరంగా ఉంటే విద్యార్థులు లక్ష్యాలను సాధిస్తారు

### అవోప రాష్ట్ర అధ్యక్షులు శంకర్ సూచన

**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి) :**అవసరానికి తగ్గట్లు మొబైల్ వాడాలని, మొబైల్స్ వాడకం తగ్గిస్తే విద్యార్థుల లక్ష్యాలను సాధిస్తున్నారని ఆర్యవైశ్య ఆఫీషల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోప) రాష్ట్ర అధ్యక్షులు మలిపెద్ది శంకర్ సూచించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ 2024%-%25 కు గాను మేడ్చల్ జిల్లా కు చెందిన ఆర్యవైశ్య విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచిన సుమారు 150 మంది విద్యార్థుల కు మేడ్చల్ జిల్లా అవోపా కమిటీ







ఆధ్వర్యంలో ప్రతిభ పురస్కారాలను అభినందించారు. ఈ సందర్భంగా ఆదివారం కూకట్ పల్లి పి.ఎం.ఎం పాఠశాల ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమానికి అవోపా రాష్ట్ర అధ్యక్షులు ముఖ్య అతిధిగా హాజరై జిల్లా అధ్యక్షుడు పెండ్యాల నాగరాజు, ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, కోశాధికారి సతీష్ ల చేతుల మీదుగా శంకర్ విద్యార్థుల కు పురస్కారాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ తల్లిదండ్రులను గౌరవించడం విద్యార్థులు నేర్చుకోవాల్సిన ముఖ్యమైన విషయమన్నారు నిత్యం విద్యార్థులు ఉదయం 5 గంటలకు బ్రహ్మ ముహూర్తంలో లేవడం అలవాటు చేసుకోవాలన్నారు. విద్యార్థుల అలవాట్లను తల్లిదండ్రులు ప్రతిక్షణం గమనించాలన్నారు. తప్పుదారిలో ప్రవర్తిస్తున్నారన్న అనుమానం కలిగితే వారిని సన్మార్గంలో పెట్టాల్సిన అవసరముందన్నారు. ప్రతి విద్యార్థి తనకు తాను అన్ని రంగాల్లో మొట్టమొదటి స్థానంలో ఉండాలని సంకల్పించుకొని ఆ సంకల్పాన్ని నెరవేర్చుకునే విధంగా వారి వారి ప్రవర్తనలను మార్చుకోవలన్నారు. కార్యక్రమంలో ఆవోప రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వందనపు శిల్ప,ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర జిల్లా అవోప సభ్యులు కట్టా రవికుమార్, పార్శి ప్రకాష్ గుప్తా, ప్రవీణ్ కుమార్ గుప్తా ,రమేష్ కుమార్ గుప్తా, రఘువంశి , నవీన్, వినయ్ తో పాటుగా ఆర్యవైశ్య ప్రముఖులు వివిధ రంగాల పారిశ్రామికవేత్తలు వివిధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు జిల్లాలోని నియోజకవర్గాల యూనిట్ సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సుభాష్ నగర్ కాలనీలో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్ (నమస్తే హైదరాబాద్):** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్ నగర్ కాలనీలో 30.50 లక్షల వ్యయంతో డ్రైనేజీ పనులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి , కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.సుభాష్ నగర్ కాలనీలోని ఆంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే గా ఎన్నికై 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి100 కొబ్బరి కాయలు కొట్టి తన మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సాయిలు, గంగాధర్, తిరుమలయ్య, బలనర్సింహ, పోచయ్య, కృష్ణ, శంకర్, మల్లేష్, ప్రభు, నరేష్, భాను, లలిత, భాగ్య, మీరభాయ్, లక్ష్మీ, స్థానిక నాయకులు తండా వాసుగౌడ్, ఉస్మాన్, అల్లాడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన యువజన నాయకులు చీటూరి రాజు



నమస్తే హైదరాబాద్ : ఈ రోజు వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధి లోని 10 వ డివిజన్ కి చెందినటువంటి కొండేటి బాబు(ఎర్ర)ల ద్వితీయ కుమార్తె కొండేటి త్రివేణి ఇటీవల అనారోగ్య కారణాలవలన మరణించగ వారి కుటుంబాన్ని కి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు వారికీ ఆర్థిక సహాయంగా జై భీమ్ యూత్ గ్రూప్ తరుపున 50కేజీ ల బియ్యం మరియు 5కేజీల వంట నూనె అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జై భీమ్ యూత్ సభ్యులు చీటూరి రాజు. కొండేటి అజయ్. సందీప్. తుమ్మల రవిరాజా. కొండేటి అనిల్.కొండేటి పవన్. శివ.బర్ల రాజు. తుమ్మల శోభన్. కొండేటి గణేష్.తుమ్మల సాయి తదితరులు పాల్గొన్నారు.

## సూదుల రవీందర్ రెడ్డి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు...



నమస్తే హైదరాబాద్ : –హన్మకొండ జిల్లా హసన్పర్తి మండల పరిధిలోని సీతానాగారం గ్రామానికి చెందిన రైతు సూదుల రవీందర్ రెడ్డి ఇటీవల కరెంట్ షాక్ కు గురై మరణించగా నేడు ఆయన దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు...ఎమ్మెల్యే వెంట హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, పాక్స్ చైర్మన్ బిల్లా ఉదయ్ కుమార్ రెడ్డి, హసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కూకట్ల రమేష్, మాజీ సర్పంచ్ దావా రవి, తో పాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కావలి గడ్డపై టిడిపి జెండా ఎగరవేద్దాం! ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి






నమస్తే హైదరాబాద్ : తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలను మెచ్చి, మీ కష్టాన్ని చూసి మీకు పదవులు ఇచ్చానని, ప్రతి కార్యకర్త పదవులు ఉన్నా లేకున్నా మన పార్టీ కోసం శ్రమించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కావలి గడ్డపై టిడిపి జెండాను ఎగరవేద్దామని ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. టిడిపి కార్యాలయంలో నాయకులు, కార్యకర్తల సమావేశం శనివారం జరిగింది., కమిటీల ఎంపిక ఆయన ఆధ్వర్యంలో పార్టీ అబ్జర్వర్ల సమక్షంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణ, మండల అధ్యక్షులను, కార్యదర్శులను నియమించారు. ప్రతి కార్యకర్త ప్రభుత్వం విడుదల చేస్తున్న ప్రతి పథకాన్ని ప్రజలకు అందజేసి పార్టీ బలోపేతానికి సమన్వయంతో పని చేస్తారని పదవులు ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. పదవులు ఉన్నా లేకున్నా కూడా అందరికీ సముచిత స్థానాన్ని కల్పిస్తానని అన్నారు. మనందరం కలిసి మన పార్టీ బలోపేతానికి కృషి చేసి స్థానిక సంస్థ ఎన్నికల్లో విజయం సాధించేందుకు నేటి నుంచే కస్టపడి పని చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 ఏళ్ల వయసులో కూడా మన రాష్ట్ర అభివృద్ధి కోసం, రాష్ట్ర ప్రజల కోసం ఎంతో శ్రమను దానం చేస్తున్నారన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి కోసం మన జీవితంలో మనం కూడా కొంత సమయం, శ్రమను దానం చేయలేమా అని అన్నారు. ఎన్నికల్లో మీరు చేసిన శ్రమ వల్లే ఎవరికి రాని మెజారిటీ నాకు వచ్చిందన్నారు. ఇంతటి మెజార్టీతో నన్ను గెలిపించిన ప్రతి కార్యకర్తకు రుణపడి ఉన్నానన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన దగ్గర నుండి కావలిలోనే ఉంటూ ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో పనిచేస్తూ నావంతు కృషి చేస్తున్నానన్నారు. నాపై ఎన్ని విమర్శలు చేసిన నా కావలి ప్రజల కోసం, కావలి అభివృద్ధి కోసం ఇంకా రెట్టింపు ఉత్సాహం తో పని చేస్తున్నానన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్త గుర్తున్నారని, ప్రతి ఒక్కరినీ కూడా కాపు కాసుకుంటానని ఎమ్మెల్యే తెలిపారు... నూతన మండల కమిటీలను ఈ సందర్భంగా అబ్జ్వర్లు ప్రకటించారు. కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, కావలి పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, కావలి రూరల్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, అల్లూరు మండల అధ్యక్షులు బండి శ్రీనివాసులు రెడ్డి, అల్లూరు మండల ప్రధాన కార్యదర్శి అంబటి రాజేంద్ర, అల్లూరు పట్టణ అధ్యక్షులు రామిశెట్టి కృష్ణ చైతన్య, అల్లూరు పట్టణ ప్రధాన కార్యదర్శి అరగల రమణయ్య, బోగోలు మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, బోగోలు మండల ప్రధాన కార్యదర్శి లేళ్లపల్లి సుధీర్ బాబు, దగదర్తి మండల అధ్యక్షులు అల్లం హనుమంతరావు, దగదర్తి మండల ప్రధాన కార్యదర్శి వింజం కొండపనాయుడు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన వారిని ఆయన సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, చక్కా మదన్ కుమార్, పొన్నెబోయిన చెంచు కిషోర్, భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నో ఏళ్ల డ్రైనేజీ నిరీక్షణకి శంకుస్థాపనతో శ్రీ కారం చుట్టిన ఏం.పీ.పీ.



నమస్తే హైదరాబాద్ : ఎన్నో ఏళ్ల డ్రైనేజీ నిరీక్షణకి శంకుస్థాపనతో శ్రీ కారం చుట్టిన ఏం.పీ.పీ. ఆనందంలో ఆటోనగర్ ప్రజలు రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి.. ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రామిశెట్టి సత్యనారాయణ మండలం లోని.. పెయ్యేరు పంచాయతి లోని (ఆటోనగర్) లొ. పంచాయతీ నిధులతో నిర్మిస్తున్న డ్రైనేజీ పనులకు ఈ ఉదయం శంకుస్థాపన చేశారు. ఎన్నో ఏళ్లుగా బాధపడుతున్న ఆటోనగర్ కాలని వాసులు సంతోష వ్యక్తం చేస్తున్నారు.. ఈ కార్యక్రమం లొ.. గ్రామ సర్పంచ్ అల్లు సుశీల, బీజేపీ ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ,బీజేపీ మండల అధ్యక్షురాలు సత్యవోలు నాగలక్ష్మి,బీజేపీ యువ మోర్చా మండల అధ్యక్షులు తలగలపు రామకృష్ణ,మరియు నియోజకవర్గ వై.ఎస్.అర్.టీ.యూ.సీ. విభాగ అధ్యక్షులు సాక్షి సాయిబాబు సీనియర్ నాయకులు జాస్తి చంటిబాబు, పెయ్యేరు వైస్ సర్పంచ్ దివి సతీష్,గంది రామారావు,శేఖర్, తదితరులు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘనవిజయం సాధించాలి -తీగల దయాకర్ గౌడ్



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు దేవరుప్పుల మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ ఉమ్మడి ధర్మపురం ఎంపీటీసీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసే ప్రతి ఎన్నికను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాంసింగ్, ఆలకుంట్ల యాదగిరి, గండిపల్లి యాకయ్య, కృష్ణమూర్తి, దేవరాజ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన మహేందర్, మైపాల్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎస్హెచ్ఓ పరశురాం





ఘట్కేసర్ జూన్ 29 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ నందు కొంతకాలంగా పనిచేస్తున్న టీ మహేందర్ ఏఎస్ఐ నుండి ఎస్ఐగా, టీ మహిపాల్ హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ గా పదోన్నతి చెందిన సందర్భంగా ఘట్కేసర్ ఇన్స్పెక్టర్ పి పరశురాం, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ జె శ్రీనివాస్ ఇరువురీ కి నక్షత్రం వారి యొక్క భుజంపై తొడిగి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు బి ప్రభాకర్ రెడ్డి, ఎం సాయి కుమార్, కే శ్రీనివాస్ మరియు పిఎస్ సిబ్బంది పాల్గొని సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

## కొండాపూర్ లో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్



ఘట్కేసర్ జూన్ 29 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని కొండాపూర్ లో ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ రాజేష్ ఆకస్మిక తనిఖీ నిర్వహించి, కొండాపూర్ లోని కొత్తగా వేసిన సిసి రోడ్లను, శానిటేషన్, ట్రేడ్ లైసెన్స్, తదితరుల విభాగాలలో సిబ్బందిని అడిగి తెలుసుకుని వాటిపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రాజేష్ ఎన్విరాన్మెంటల్, వార్డ్ ఆఫీసర్ శ్రీకాంత్, బిల్ కలెక్టర్ గణేష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేద ప్రజల కష్టాలను తీర్చే పార్టీ కాంగ్రెస్ పార్టీ...

**పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...**

**పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నాం..**

**అనారోగ్యానికి గురైన వారికి ఎల్ఓసి తో ఆసరాగా నిలుస్తున్న ఎమ్మెల్యే నాగరాజు...**

**9 రోజుల్లోనే 9వేల కోట్ల పైగా రైతు భరోసా నిధులు విడుదల చేసిన ఘనత కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానిదే...**

**ఆపదలో అన్న అంటే నేనున్నానంటూ ముఖ్యమంత్రి సహాయనిధితో నిరుపేదలకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు...**

**కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు...**









నమస్తే హైదరాబాద్ :
హసన్పర్తి మండల కేంద్రంలోని ఎంపీడివో కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా హసన్పర్తి, హన్మకొండ మండలాల పరిధిలోని 81మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 81లక్షల 09వేల 396 రూపాయల విలువ గల చెక్కులను అలాగే 25 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) లబ్ధిదారులకు 7లక్షల 20వేల 220 రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు...

అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ..

వర్ధన్నపేట నియోజకవర్గంలో ఒక్క హసన్పర్తి మండలంలోనే ఏడాదిన్నర కాలంలో 400మంది లబ్ధిదారులకు సుమారు 4కోట్ల విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం పై 8లక్షల కోట్ల అప్పులు ఉన్నా వాటికీ మిత్తిలు కడుతూ పేద ప్రజల సంక్షేమాన్ని ఆపకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని తెలిపారు. ఆదాయనికి మించి ఖర్చులు ఉన్నా కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నేరవేరుస్తున్నట్లు పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తూ రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ, సన్నాలు పండించే రైతులకుక్వింటాకు 500బోనస్, ఇటీవల ఎకరానికి 12వేల రూపాయల రైతు భరోసా పథకం కింద ఈ హసన్పర్తి మండలానికి 1394 మంది లబ్ధిదారులకు 12 కోట్ల 77 లక్షల 77వేల 806 రూపాయల రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ కావడం జరిగిందన్నారు. అలాగే మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత కల్పిస్తుందని అందులో భాగంగానే మహిళకు ఫ్రీ బస్ సౌకర్య, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500రూపాయల గ్యాస్ సబ్సిడీ వంటి పథకాలను మహిళలకు అందిస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని పేద వర్గాల ఆకలిని గుర్తించి వారికీ కడుపు నిండా అన్నం పెట్టాలనే ఆలోచనతో రేషన్ షాపుల ద్వారా తెల్ల రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. వర్ధన్నపేట నియోజకవర్గం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గార్లు ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు అను నిత్యం కృషి చేస్తున్నానని అన్నారు..

అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజనం పథకం క్రింద అక్షయపాత్ర వారితో మాట్లాడి మరింత మెరుగైన ఆహారం బహుజన విద్యార్థులకు అందించడం లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు..

వర్ధన్నపేట నియోజకవర్గ పరిధి లోని సుదూర ప్రాంతాల నుంచి నా దగ్గరికి డబ్బులు ఖర్చు చేసుకొని రావద్దు అని ఒక గొప్ప సదుద్దేశంతో మీకు ఏ సమస్య ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశామని 8096107107 ఆ నెంబర్ కి ఫోన్ చేసి సమస్య చెప్తే సత్వరమే పరిష్కరిస్తామని విజ్ఞప్తి చేశారు...

ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూరు ఏఎంసీ వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, పాక్స్ చైర్మన్ బిల్లా ఉదయ్ కుమార్ రెడ్డి, మెరుగు రాజేష్ గౌడ్, చల్లా గోపాల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రాజీవ్ గాంధీ, 65వ డివిజన్ కార్పొరేటర్ గుగులోత్ దివ్యరాణి, హసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మహిళ అధ్యక్షురాలు జోరిక పూలక్క, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వీర సుధాకర్, డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, పొన్నాల రఘు, అయ్యల రాంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు మాట్ల విష్ణు, జట్టి యుగేందర్,రుద్రారపు అనిల్, రెమిడి నితిన్, మంద రాజు, మదన్ గౌడ్, వీసం సురేందర్ రెడ్డి, , భూక్యా రాజు, తో పాటు ఎమ్మార్వో చల్లా ప్రసాద్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

# మాటల ప్రభుత్వం కాదు - చేతల ప్రజా ప్రభుత్వం ఇది....

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు..**

**ప్రజలందరూ ప్రభుత్వానికి అధికారులకు సహకరించాలని కోరారు...**

**డివిజన్లలో ప్రతి కాలనీ / బస్తీకి రోడ్లు, డ్రైనేజీలు వేయించే బాధ్యత నాది...**

**మడికొండ 64వ డివిజన్ లో సీసీ రోడ్డు మరియు సైడ్ డ్రైన్ పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు..**








నమస్తే హైదరాబాద్ :
వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి పనులలో భాగంగా నేడు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మడికొండ 64వ డివిజన్ లో రూ.15.50 లక్షల రూపాయల సాధారణ నిధులతో అంతర్గత రోడ్లు,సైడ్ డ్రైన్ నిర్మాణం పనులకు మరియు అదే గ్రామ చెరువు కట్ట సమీపంలో సీసీ రోడ్డు మరియు డ్రైనేజ్ నిర్మాణ పనుల కోసం 10 లక్షల రూపాయల ఎస్ ఎఫ్ సి నిధులతో కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు...

అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ...

నేడు ఒక్క రోజే దాదాపు 1.05 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. శిలాఫలకం ఏర్పాటు చేసిన కొబ్బరికాయ కొట్టిన ప్రతి అభివృద్ధి కార్యక్రమం నిర్ణీత సమయంలోనే పూర్తిచేస్తామని ప్రజలకు ప్రజా ప్రభుత్వం నిజమైన భరోసా ఇస్తుందని అన్నారు. నిత్యం వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం,నూతన ఆవిష్కరణలు,అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారిస్తూ ముందుకు వెళ్తున్నామని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు...

మడికొండ గ్రామస్తుల కోరిక మేరకు చెరువును సుందరీకరణ చేసేందుకు సహాయ శక్తులా కృషి చేస్తానన్నారు. అలాగే ఈ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని డంపింగ్ యార్డ్ మార్చే వరకు నేను నిద్రపోనంటూ గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. నాయకులందరూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల దృష్టికి తీసుకువెళ్లి ప్రచారం నిర్వహించాలన్నారు లేకుంటే గత పాలకులు మన ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు అన్నారు.



అలాగే ఎవరు అధైర్య పడొద్దు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించే బాధ్యత నాది అన్నారు. రాష్ట్రంలోని అర్హులైన రైతులందరికీ రైతుబంధు 9 రోజుల్లోనే 9 వేల కోట్లకు పైగా నిధులు విడుదల చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు...పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తూ,అర్హులైన పేదలకు న్యాయం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో జరుగుతుందని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ను 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచామని అన్నారు. ప్రతీ పేదవారికి సంక్షేమ పథకాలు అందజేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు..కాంగ్రెస్ ప్రజల పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని దశల వారీగా అమలు చేస్తున్నామని,పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర సర్కార్ పని చేస్తోందని,ఇది పేదల ప్రభుత్వమన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, రైతు భరోస, సన్న వడ్లకు 500 బోనస్,200 యూనిట్ల ఉచిత విద్యుత్, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు..

గత ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు. పేదలకు సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలకు రాజకీయాలకతీతంగా మద్దతు పలకాలని కోరారు.. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధి లోని సుదూర ప్రాంతాల నుంచి నా దగ్గరికి డబ్బులు ఖర్చు పెట్టుకుని రాకుండా మీకు ఏ సమస్య ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ కు 8096107107 ఫోన్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు...

ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఆవాల రాధిక రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సారంపల్లి శ్రీనివాసరెడ్డి, మెట్టుగుట్ట చైర్మన్ పైడిపాల రఘు చందర్, రామాలయ చైర్మన్ పల్లెపు అర్జున్ మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు, మండల మహిళ అధ్యక్షురాలు నీలం రజిని, మాజీ ఎంపీపీ బిల్లా రవీందర్, 46వ డివిజన్ అధ్యక్షుడు వస్కుల నాగరాజు, 64వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ బైరీ లింగమూర్తి తో పాటు కాలనీ పెద్దలు కొమురయ్య, వెంకటయ్య, బైరీ కొమురయ్య, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు....

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి.....

## మండల విద్యాశాఖ అధికారులు



నమస్తే హైదరాబాద్ : వేటపాలెం : వేటపాలెం మండలం ఎంఈఓ ఆఫీసు నందు మండల విద్యాశాఖ అధికారుల ఆధ్వర్యంలో సీఆర్పీలు , ఐఆర్టీలు, పి టి ఐ డబ్ల్యు లు మరియు అంగనవాడి ఉపాధ్యాయినీ లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారులు జె వి సుబ్బయ్య, ఐ పురుషోత్తం సీఆర్పీలు, ఐఆర్టీలు, పి టి ఐ డబ్ల్యు లను ఉద్దేశించి మాట్లాడుతూ మండలంలోని ఐదు సంవత్సరములు నిండిన విద్యార్థుల వివరాలను సేకరించి, ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, తద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని, అందుకోసం మండలంలోని ఉపాధ్యాయుల సహకారం తీసుకొని ప్రభుత్వ పాఠశాలల ను బలోపేతం చేయాలని కోరారు.

---

**క్రైమ్ కౌంటర్ న్యూస్...**
**ప్రకాశం జిల్లా.....**



గిద్దలూరు పట్టణం, నల్లబండ బజారు సమీపం లోని కొండపై రాచర్ల మండలం, జే. పుల్లలచెరువు గ్రామానికి చెందిన నల్లబోతుల రంగయ్య(65) అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య. ఆత్మహత్యకు కుటుంబ కలహాలే కారణమని సమాచారం....

---

నమస్తే హైదరాబాద్ :
పెద్దారవీడు మండలం
తంగిరాల పల్లి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి గ్రామంలోకి వెళ్లే సిమెంటు రోడ్డుకు ఇరువైపులా చిల్లచట్లతో పెద్ద అడవిలో దర్శనమిస్తుంది . ఈ రోడ్డుపై ప్రతినిత్యం గ్రామ సచివాలయ ఉద్యోగస్తులు, గ్రామంలో నివసించే వారు, గ్రామంలో తాగునీటి కోసం ట్రాక్టర్లు వెళ్తూ ఉంటాయి . అలానే గ్రామం నుండి పిల్లలు స్కూలుకు చదువుకొనడానికి ప్రతినిత్యం వస్తు పోతూ ఉంటారు ఈ చిల్ల చెట్ల వలన పాములు మొదలగు వాటి వలన పిల్లలు ఆ దారిన రావటానికి భయభ్రాంతులకు గురి అవుతున్నారు కావున ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు సిమెంటు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చిల్ల చెట్లను తొలగించి విష జంతువుల నుండి బడికి వెళ్లే పిల్లలను, పెద్దలను కాపాడవలసినదిగా గ్రామస్తులు వేడుకొనుచున్నారు.....





# వ్యాసరచన పోటీ విజేతలకు బహుమతి ప్రధానం

నమస్తే హైదరాబాద్ : ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శనివారం పల్నాడు జిల్లా కోసూరు మండలం క్రోసూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఏడు ఎనిమిది తొమ్మిది తరగతుల విద్యార్థినీ విద్యార్థులకు ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ ఆధ్వర్యంలో "పొగాకు మరియు నికోటిన్ ఉత్పత్తులు తయారు చేసే పరిశ్రమల గురించి అవగాహన"అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ పోటీల్లో ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులను జి రాము, ఎస్ ఎఫ్ సి మనోజ్ఞ, సిహెచ్ షాలోమ్ జెసి విద్యార్థులకు వైద్యాధికారిని సిరి చందన, ప్రధానోపాధ్యాయులు జి రామాంజనేయులు, ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ లు స్కూల్ బ్యాగులు, ప్రశంసా పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుగ్గి బాబురావు, ఆరోగ్య కార్యకర్త లావణ్య, ఆశా కార్యకర్తలు



తదితరులు పాల్గొన్నారు

# వెంకటేశ్వర స్వామి సన్నిధిలో దారపనేని



నమస్తే హైదరాబాద్ : నెల్లూరు జిల్లాలో ప్రసిద్ధి చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో పామూరు మండలం మోపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ బిల్డర్ దారపనేని సుబ్బారావు, ధర్మపత్ని సుధారాణి, కుమారులు శ్రీరామ్ చౌదరి, నందకిషోర్ చౌదరి శనివారం కుటుంబ సమేతంగా వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం ధర్మకర్త పెండ్యాల సూర్యనారాయణ స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. వచ్చావ కాంతమ్మ, మేడసాని వెంకటస్వామి, నాగలక్ష్మి మరియు బంధుమిత్రులు ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దారపనేని సుబ్బారావు ఆలయ ధర్మకర్త పెండ్యాల సూర్యనారాయణ తో దేవస్థానం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు.

# మాజీ ఏఎంసీ చైర్మన్ ఘనశ్యాం ను పరామర్శించిన దారపనేని



నమస్తే హైదరాబాద్ : ప్రకాశం జిల్లా ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, టిడిపి సీనియర్ నాయకులు, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ముఖ్య అనుచరులు, చిన్ననాటి స్నేహితులు అయినటువంటి అయినా బత్తిని ఘనశ్యాం ను కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ శనివారం పరామర్శించారు. ఇటీవల హృదయానికి సంబంధించిన వ్యాధితో కొంత అస్వస్థతకు గురైన ఘనశ్యాం చెన్నైలోని అపోలో హాస్పటల్లో మెరుగైన వైద్యం చేయించుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి వచ్చిన ఘన శ్యాం ను దారపనేని ఒంగోలులోని ఘన శ్యాం నివాసంలో పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ ఆరోగ్యం పై అశ్రద్ధ విడనాడి ఆరోగ్యవంతులుగా ఉండేందుకు కృషి చేయాలన్నారు. వరద నాగేశ్వరరావు స్వామి, తదితర మిత్రులు, శ్రేయోభిలాషులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# శానిటేషన్ పై ఎంపీడీవో టీ పార్వతీ పర్యవేక్షణ






నమస్తే హైదరాబాద్ : వైకుంఠపురం గ్రామపంచాయతీ ని అమరావతి మండలం ఎంపీడీవో టీ పార్వతి శనివారం సందర్శించారు.. డైలీ గార్బేజ్ డోర్ టు డోర్ కలెక్షన్ మరియు ఐ వి ఆర్ ఎస్ కాల్స్ గురించి మీటింగ్ నిర్వహించి తగు సూచనలు ఇచ్చారు స్వచ్ఛ సర్వేక్షన్ -2025 సర్వే లో భాగంగా తీసుకోవాల్సిన చర్యలు, గ్రామంలో మురుగు నీరు నిల్వ ఉన్న చోట దోమ లార్వా పెరగకుండా ఆయిల్ బాల్స్ వేయడం, డైలీ క్లోరైనేషన్, ట్యాంక్ క్లీనింగ్ చేసిన తేదీ ను డిస్ప్లే చేయడం.. క్లోరైనేషన్ మరియు ట్యాంక్ క్లీనింగ్, శానిటేషన్ లాగ్ బుక్స్ రిజిస్టర్ లు పరిశీలించారు గ్రామాలలో పంచాయతీ సెక్రటరీలు అందుబాటులో లేకపోతే చర్యలు కఠినంగా ఉంటాయన్నారు శానిటేషన్ మెరుగు పడే విధముగా చర్యలు తీసుకోవాలి అని పంచాయతీ కార్యదర్శుల కు ఆదేశాలు జారీ చేశారు

# పొగాకు రైతుల నిరసన

## పొగాకు కొనుగోళ్లను అడ్డుకున్న రైతులు



నమస్తే హైదరాబాద్ ; కందుకూరు రూరల్ టి. నాగ బ్రహ్మం,పామూరు రోడ్ లోని 27 వేల కేంద్రంలో పొగాకు. కు సరైన ధరలు ఇవ్వడం లేదని, లో గ్రేట్ కొనుగోలు చేయడం లేదని, నో బిడ్లు వేస్తున్నారనీ అంటూ రైతులు పొగాకు వేలం కొనుగోళ్లను శనివారం నిలిపివేశారు. సరైన ధరలు ఇచ్చేంతవరకు పొగాకు కొనుగోలు చేయవద్దని రైతుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# రోళ్ళపాడులో డివార్నింగ్ కార్యక్రమం

నమస్తే హైదరాబాద్ : పోకూరి మాల్యాద్రి,మండల పరిధిలోని రోళ్లపాడు గ్రామములో పోకూరు ఇన్చార్జ్ పశు వైధ్యా దికారి ఎస్. సుధాకర్ ఆధ్వర్యంలోడివార్మింగ్ కార్యక్రమము శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో పశువైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.



## నవ అహోబిల లక్ష్మి నరసింహా స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు



నమస్తే హైదరాబాద్ : మండలంలోని కొత్తపేట వద్ద వెలసిన నవ అహోబిల లక్ష్మి నరసింహ స్వామికి శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు పేద పండితుల మంత్రోచ్ఛారణ ల వద్ద నిర్వహించారు. ఉదయం స్వామివారికి అభిషేకం, అర్చనలు, నిర్వహించి, రకరకాల పూలతో అలంకరించారు. సాయంత్రం భక్తులు పెద్ద ఎత్తున దర్శనానికి తరలివచ్చారు. సాయంత్రం భక్తులు భజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్వామివారి భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అలయ కమిటీ వారు అందజేయడం జరిగింది. ఈ పూజా కార్యక్రమాలలో ఆలయ కమిటీ సభ్యులు చైర్మన్ పి ఓబిరెడి, సెటిలర్ రిట్, జిల్లా న్యాయమూర్తి పి సుబ్రమణ్య కుమార్, కోశాధికారి ఆర్ రామ్‌ప్రసాద్ తదితరులు పాల్గొనడం జరిగింది...

## ఒంగోలు నగర టీడీపీ నూతన అధ్యక్షులు బండారు మదన్ కి శుభాకాంక్షలు తెలిపిన ఆకుపాటి.



నమస్తే హైదరాబాద్ : తెలుగుదేశం పార్టీ ఒంగోలు నగర అధ్యక్షులుగా ఎన్నికైన బండారు మదన్ ని ఒంగోలులోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ మరియు మిత్రులు.

## పేదరాలి పై ఔదార్యం చూపిన మాజీ జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్

### రూ 10 వేల ఆర్థిక సహాయం అందజేత



నమస్తే హైదరాబాద్ : ఎవరికి ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ ముందుకు వచ్చి నిస్వార్థంగా సహాయ సహకారాలు అందించే సూర్యాపేట జిల్లా పాలకవీడు మాజీ జెడ్పిటిసి మాలోత్ బుజ్జి మోతిలాల్ శనివారం పక్షవాతంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓ పేదరాలిపై ఔదార్యం చూపారు. మండలంలోని సజ్జాపురం గ్రామానికి చెందిన భీమన మంగమ్మ (35) చిన్న వయసులోనే పక్షవాతం వ్యాధికి గురైంది. సొంత భూమి,ఇల్లు లేని మంగమ్మ కూలీ పని కి కూడా వెళ్లలేక ఉపాధి కోల్పోయింది. జీవనం దుర్భరం కావడంతో విషయం తెలుసుకున్న జడ్పిటిసి బుజ్జి మోతిలాల్ మంగమ్మ ను కలిసి ఓదార్చి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మాట్లాడి సొంత ఇల్లు మంజూరీ చేయిస్తానని హామీ ఇచ్చారు. తక్షణ సహాయం క్రింద రూ 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కంపసాటి గంగయ్య,మాజీ సర్పంచ్ ఒంటెద్దు వల్లభరెడ్డి,సజ్జాపురం, శూన్యపాడు మాజీ ఎంపీటీసీలు ఒంటెద్దు వల్లభరెడ్డి,నీమా నాయక్, నాయకులు యరెడ్ల సైదిరెడ్డి, గుర్రం సైదులు యరెడ్ల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీసెల్ సమావేశం

### ముఖ్య అతిథులుగా పాల్గొన్న వైఎస్ఆర్ సీపీ పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము చంద్రశేఖర్

నమస్తే హైదరాబాద్ : మండలంలోని ఆదినారాయణ కాలనీ నందు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారివేముల కిరణ్ ఆధ్వర్యంలో మండల ఎస్సీసెల్ సమావేశం శనివారం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీకి మొదటినుండి దళితులు ఆయువుపట్టు లాంటి వారాని రానున్న రోజులలో కూడా పార్టీకోసం కష్టపడి జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేంతవరకు పనిచేయాలని కోరారు. ఈ నెలలో ప్రారంభమయ్యే "చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ" అనే కార్యక్రమాన్ని ప్రతి ఒక్క కార్యకర్త విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో యస్.సి సెల్ మండల ఉపాధ్యక్షుడు కందుకూరి.సాగర్, కడియం.వెంకటరావు, కడియం.పాపయ్య, పేతురు, సంపూర్ణరావు, నాగమోషే , ఎరువ.కాశయ్య, శాంసన్,



కడియం.యాకోబు,కడియం. సురేష్, బూస్సా. వెంకటేశ్వర్లు, దొడ్డ.చిట్టి బాబు, పాలెపోగు జోసెఫ్, తగరం.హుస్సేన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యాలను అధిగమించాలి.. ఏ డి ఏ డాక్టర్ కే.బ్రహ్మయ్య




నమస్తే హైదరాబాద్ : అద్దంకి మండలం లోని తిమ్మయపాలెం గ్రామం లో జు గొర్రెల, మేకలకు ఉచిత బట్టల నివారణా మందును తాగించామని అద్దంకి ఏ డి ఏ డాక్టర్ కే. బ్రహ్మయ్య అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఆంధ్రా ప్రదేశ్ ప్రభుత్వ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జూన్ 26 వ తేదీ నుండి జూలై 10వ తేదివరకు కార్యక్రమంజరుగుతుందన్నారు.ప్రభుత్వం సంవత్సరానికి రెండు సార్లు ఈ మందు ఇస్తుందనీ మొదటివిడత లో భాగంగా తిమ్మయపాలెం లో డి వార్నింగ్ కార్యక్రమం శనివారం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాలను అధిగమించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ అంగళకుర్తి హన్మయ్య ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో ఆదిరెడ్డి పులి నాగేశ్వరరావు, (గోపాలమిత్రులు) దీప్తిమాయి,కొండలు. ఏహెచ్ ఏ లు పాల్గొన్నారు.

## శ్రీరంగరాజుపురంలో ది వార్మింగ్ కార్యక్రమం



నమస్తే హైదరాబాద్ : రూరల్ టి. నాగ బ్రహ్మం, మండల పరిధిలోని శ్రీరంగరాజపురం గ్రామములో మాచవరం పశు వైద్యా దికారి ఎస్. సుధాకర్ ఆధ్వర్యంలోడి వార్మింగ్ కార్యక్రమము శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలోగ్రామీణ పశు వైద్య కేంద్రం జె వీ ఓపాలూరు బి. రమణమ్మ పాల్గొన్నారు.

## బోత్తలపాలెం ప్రైమరీ స్కూల్ నందు మాదకద్రవ్యాల దుర్వినియోగం పై అవగాహన



నమస్తే హైదరాబాద్ : నషాముక్త్ భారత్ అభియాన్, మిషన్ పరివర్తన (సామాజిక మరియు సాధికారత మంత్రిత్వ శాఖ ) కింద మాధక ద్రవ్యాలా దూర్వినియోగం పై అవగాహన కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు, శేఖర్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం బోత్తలపాలెం ప్రైమరీ స్కూల్ నందు నిర్వహించబడింది, ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఎడ్యుకేటర్. (మంద.శ్రీనివాస్), స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు

# కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

### కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా కారింగుల అంజన్ గౌడ్

నమస్తే హైదరాబాద్ : సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణ కేంద్రానికి చెందిన టి యు డబ్ల్యు జే యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ ఇటీవల తన పదవులకు రాజీనామా చేసిన విషయం తెలిసినదే. అంజన్ గౌడ్ శనివారం కోదాడ శాసన సభ్యురాలు అయిన ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. అంజన్ గౌడ్ తో పాటు పుట్ట వెంకటేష్ గుగులోతు సురేష్ నాయక్ గుండు మధులను కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. జర్నలిస్టులో యూనియన్ నాయకుడిగా గత కొన్ని సంవత్సరాలుగా జిల్లా వ్యాప్తంగా మరియు నియోజకవర్గ వ్యాప్తంగా అంజన్ గౌడ్ విశేషమైన సేవలు అందించాలని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అంజన్ గౌడ్ పార్టీలో చేరడం పార్టీ బలుపేతానికి ద్రోహదాపడుతుందన్నారు. కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలను ప్రభావితం చేయగల వ్యక్తి అంజన్ గౌడ్ అని కొనియాడారు. గత కొన్ని సంవత్సరాలుగా అంజన్ గౌడ్ ను చూస్తున్నానని జర్నలిస్టు యూనియన్ నాయకుడిగా జర్నలిస్టులను ఏకతాటిపై నడిపి వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేశారని తెలిపారు. ఈ పరిస్థితులలో పార్టీకి వారి అవసరం తప్పనిసరి అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం అంజన్న గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని



అన్నారు. తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల మరియు పౌర సరఫరా శాఖ మంత్రివర్యులు కెప్టెన్ నలుమాదా ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు కోదాడ ఎమ్మెల్యే శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి చేస్తున్న అభివృద్ధి ఎనలేనిదని కొనియాడారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కర్తవ్యం గా కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ కార్పొరేషన్ వైస్ చైర్మన్ ఎంఏ జబ్బార్, గౌడ సంఘ రాష్ట్ర నాయకులు కేఎల్ఎన్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు దేగ కొండయ్య, కాటంరెడ్డి ప్రసాద్ రెడ్డి, సాధినేని అప్పారావు, పంది తిరపయ్య, సిరికొండ శ్రీనివాస్, తంగేళ్లపల్లి లక్ష్మణ్, కాసర్ల సత్యరాజ్, మాతంగి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరి అనంతమ్మకు శ్రద్ధాంజలి ఘటించిన రాజకీయ ప్రముఖులు



నమస్తే హైదరాబాద్ : సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ చిలుకూరు మండల కేంద్రంలో చిలుకూరు మాజీ సర్పంచ్ కీర్తిశేషులు కస్తూరి అంజయ్య సతీమణి అనంతమ్మ శుక్రవారం రాత్రి స్వర్గస్తులైనారు. శనివారం ఉదయం చిలుకూరులో అంత్రక్రియలు జరిగాయి. శనివారం ఉదయం కోదాడ ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావు పార్ధ దేహం వద్ద శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు, బంధువులకు సానుభూతి తెలియజేశారు. కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ దూరవాణి ద్వారా సంతాప సందేశం పంపించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. అనంతమ్మ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కోదాడ నుండి నాగార్జునసాగర్ కు పాదయాత్రగా వెళ్తున్న సమయంలో తెలంగాణ ఉద్యమం పట్ల ఆకర్షితులైన కస్తూరి అంజయ్య టిఆర్ఎస్ పార్టీలో కేసీఆర్ సమక్షంలో చేరడం జరిగింది. తాను నమ్ముకున్న సిద్ధాంతానికి మలిదశ తెలంగాణ ఉద్యమకారుడుగా పోరాడిన నాయకుడు అంజయ్య, నాటి నుంచి నేటి వరకు టిఆర్ఎస్ పట్ల తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఆయనకు స్మృతి చిహ్నంగా చిలుకూరులో అమరవీరుల స్మృతి చిహ్నాము ఏర్పాటు చేయడం జరిగింది. అనంతమ్మ మృతి పట్ల టిఆర్ఎస్ నాయకులు మాజీ జెడ్పిటిసి బట్టు శివాజీ నాయక్, తాళ్లూరి శ్రీనివాస్, కస్తూరి నరసయ్య, చిలుకూరు ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ అలస కాని జనార్ధన్, కస్తూరి సైదులు, గంటం పెద్ద వెంకయ్య, పోలే బోయిన గంగాధర్, సిరాపురపు శ్రీనివాస్, గ్రామ పెద్దలు తదితరులు శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుందాం

**వాడవాడల జెండా ఎగురవేసి మాదిగల ఐక్యతను చాటుదాం**

**ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతా బాబు మాదిగ**





నమస్తే హైదరాబాద్ : జులై ఏడో తారీఖున ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుందామని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతాబాబు మాదిగ పిలుపునిచ్చారు. శనివారం కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ బాణాల అబ్రహం, పట్టణ అధ్యక్షులు ఏర్పుల చిన్ని మాదిగ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత 30 సంవత్సరాలుగా ఏబిసిడి వర్గీకరణకై మాదిగ బిడ్డలు అలుపెరగని పోరాటాలు చేశారని గుర్తు చేశారు. వర్గీకరణ కై జరిగిన పోరాటంలో తమ మాదిగ జాతి బిడ్డలు ఎంతోమంది అమరులయ్యారని వారి త్యాగాల ఫలితంగానే నేడు వర్గీకరణ సాధించామని తెలిపారు. వర్గీకరణ అనంతరం మొదటిసారిగా జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని గ్రామ గ్రామాన వాడ వాడల పార్టీ దిమ్మెలకు రంగులు వేసి జెండాలు ఆవిష్కరించి పండుగ వాతావరణంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన వెంటనే అసెంబ్లీలో వర్గీకరణ చట్టం అమలు చేసినందుకు మాదిగ జాతి పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి బొల్లపోగు స్వామి, ఎమ్మెస్ఎఫ్

కోదాడ నియోజకవర్గ నాయకులు పిడమర్తి బాబురావు,కోదాడ మండల అధ్యక్షులు నారకట్ల ప్రసాద్,మండల నాయకులు సోమపొంగు శ్రీను, మాదుగుల రాహుల్, గుండెపంగు నాగేంద్రబాబు, భాను, విక్కీ, సాయి హేమంత్, ములుగురు నాని, వినయ్ కుమార్ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ కంఠమహేశ్వర స్వామి( కాటమయ్య) గుడి నిర్మాణ నూతన కమిటీ ఏర్పాటు

నమస్తే హైదరాబాద్ : సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండలం తొగర్రాయి గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో కొంతకాలం క్రితం గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి ( కాటమయ్య ) గుడి నిర్మాణం, విగ్రహ ప్రతిష్ట, చేయాలని తీసుకున్న నిర్ణయం లో భాగంగా శనివారం స్వామివారి గుడి నిర్మాణం జరిగించుటకు గౌడ కులస్తులు పెద్దల సమక్షంలో గుడి నిర్మాణం కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోబడినది.

గుడి నిర్మాణ కమిటీ చైర్మన్ గా బాలె బోయిన పెద్ద వేలాద్రి గౌడ్, వైస్ చైర్మన్ గా బాలే బోయిన ఏడుకొండలు, కార్యదర్శిగా బాలె బోయిన ధన మూర్తి , కోశాధికారిగా బాలేబోయిన వెంకన్న, బాలే బోయిన చిన్న వేలాద్రి, కార్యవర్గ సభ్యులుగా, బాలే బోయిన రామారావు, కుక్కడపు చిన్న వీరయ్య, వీరంకి తిరపయ్య, బాలె బోయిన ఆదినారాయణ, మిరియాల వెంకన్న, మామిడి కాశయ్య, కొండ వినోద్, మరియు గౌరవ సలహాదారులుగా మిరియాల అంజయ్య, బాలె బోయిన వెంకయ్యలను ఆలయ నిర్మాణ కమిటీగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. దీనికి అనుబంధ కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. దేవాలయం కమిటీని ఎన్నుకోబడిన అనంతరం తొగర్రాయి గ్రామానికి చెందిన కొంతమంది కుటుంబ సభ్యులు వారి యొక్క సహృదయంతో దేవాలయ నిర్మాణానికి స్థల దాతలుగా ముందుకు వచ్చిన కొంతమంది గౌడ కులస్తులు. వారి వివరములు, 1) బాలే బోయిన వెంకయ్య- లక్ష్మి, 2) బాలెబోయిన కృష్ణయ్య- మంగతాయి, 3) బాల బోయిన మైసయ్య- వీరమ్మ, 4) బాల బోయిన వీరబాబు- అనురాధ, 5) బాలే బోయిన నాగేశ్వరరావు- మమత, అనువారు వీరందరూ కలిసి స్వామివారికి గుడి నిర్మాణానికి స్థలాన్ని దాతలుగా ఇచ్చినారు. ఈ స్థల దాతలను ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన గుడి నిర్మాణ కమిటీ సభ్యులు, మరియు గ్రామ గౌడ కుల పెద్దలు కలిసి వారిని



ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ఈ యొక్క గుడి నిర్మాణం పూర్తయ్యే వరకు ప్రతి ఒక్కరూ తమ వంతు కర్తవ్యం గా బాధ్యతలు తీసుకొని ఆర్థికంగా, సాంఘికంగా, సామాజికంగా, సహాయ సహకారాలు అందిస్తూ ఈ గ్రామానికి ఈ గౌడ కులస్తుల సంఘానికి మంచి పేరు ప్రతిష్టలు సంపాదిస్తారని, మరియు గుడి నిర్మాణానికి స్థలదాతలుగా ఇచ్చిన వారి కుటుంబాలకు ఆ భగవంతుని యొక్క ఆశీస్సులు, దీవెనలు, ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ, ఆ దేవుని యొక్క కృపాకటాక్షమునకు ప్రతి ఒక్కరూ పాత్రులు కాగలరని ప్రతి ఒక్కరిని పేరు పేరునా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువతీ యువకులు, విద్యావంతులు, ప్రముఖులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చుండి సచివాలయమును తనిఖీ చేసిన ఇన్చార్జ్ ఎంపిడిఓ నరేంద్ర వర్మ



నమస్తే హైదరాబాద్ : పోకూరీ మాల్యాద్రి మండలంలోని చుండి సచివాలయంను ఇన్చార్జి ఎంపీడీవో నరేంద్ర వర్మ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు.గ్రామస్థులను కలిసి హాయ్ ఇవి ఆర్ఎస్ ఫోన్ గురించి అవగాహన కల్పించారు. జాయింట్ కలెక్టర్ ఆదేశముల మేరకు చుండిరేషన్ షాపు ను సందర్శించి 65o వయసు కలిగినవారికి వికలాంగులకు ఇంటివద్ద రేషన్ పంపిణీ విషయమై పురోగతి పరిశీలించారు. సచివాలయ సిబ్బంది సహకారం తో 77 శాతం కంప్లీట్ అయినట్లు, దాదాపు పదిమంది డెత్/ మై గ్రేటెడ్ ఉన్నారని గుర్తించారు.

# ఎఫ్ ఆర్టీఐ తిరుపతి సిటీ అధ్యక్షులు గా ఆంజనేయులు తిరుపతి,



నమస్తే హైదరాబాద్ :. ఎఫ్ ఆర్టీఐ తిరుపతి సిటీ అధ్యక్షులు గా ఆంజనేయులు తిరుపతి, జూన్ 28: రాష్ట్రంలో ఆధ్యాత్మిక జిల్లా తిరుపతి ఫోరమ్ ఫర్ ఆర్టీఐ సిటీ అధ్యక్షులు గా నందిభక్తుల ఆంజనేయులు ను జాతీయ సహాయ కార్యదర్శి కె అజయ్ ప్రసన్న కుమార్ నియమించారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎల్ ఐ సి లో పనిచేసి డాక్టరేట్ అవార్డు పొందిన ఆంజనేయులు సహా చట్టం, హ్యూమన్ రైట్స్ మరియు లోకాయుక్త పై అవగాహన కల్పిస్తున్న ఫోరమ్ ఫర్ ఆర్టీఐ లో గత ఏడాది చేరారు. ఏడాది కాలం గా పరిశీలించి సిటీ అధ్యక్షులు గా నియమించినట్లు అజయ్ ప్రసన్న తెలిపారు. సభ్యత్వం పెంపుదల నూతన కమిటీలు ఏర్పాటు చేయాలి అని ఆంజనేయులకు చెప్పారు. సిటీ లో మహిళా, యువజన, ఎంప్లాయిస్, స్టూడెంట్ తదితర విభాగాల కమిటీలు ఏర్పాటు చేయాలనీ తెలిపారు. అదేవిధంగా జిల్లాలో జిల్లా కమిటీ లో సమర్థులను ఎంపిక చేసేలా జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్ చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. పదవిలో ఉన్న వారు మీటింగ్ లకు తప్పకుండా హాజరు కావాలని, జిల్లా అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు గా ఎన్నిక కావాలని అనుకొనే వారు తమ దరఖాస్తు లను పంపాలని కోరారు.

# బాపట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నివేళలా అన్ని రకాల వైద్య సేవలు



నమస్తే హైదరాబాద్ :

గతంలో రోగులు ఫుల్.. సిబ్బంది నిల్ అనే వార్త ప్రచురించిన సంగతి పాఠకులకు విధితమే ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రస్తుతము అన్ని విభాగాలకు 23 మంది వైద్యులను పంపగా 21 మంది వైద్యులు డ్యూటీలో ఉన్నారని , పదోన్నతి పొందిన వైద్యుల ఖాళీలు రెండు ఉన్నాయని 19 మంది స్టాఫ్ నర్సులు అందుబాటులో ఉన్నారని, ల్యాబ్ మరియు మందులకు ఎటువంటి సమస్య లేదని, సర్జికల్ వాటి కొరకు లోకల్ లో కొనుగోలు చేయడానికి ప్రభుత్వం ఫండ్ అందజేశారని, గుండెకు సంబంధించి %వఅవవ్ఞివజూశ్రీఖంవ% ఇంజక్షన్ హాస్పటలో అందుబాటులో ఉన్నప్పటినుండి ఇప్పటివరకు 46 మందికి గాను 44 మంది ప్రాణాలు కాపాడగలిగామని, ఎల్లవేళలా నాలుగు ఇంజక్షన్లు అందుబాటులో ఉంటాయని బాపట్ల పట్టణ మరియు రూరల్ ప్రాంత ప్రజలు ప్రభుత్వ హాస్పిటల్ నందు అందుబాటులో ఉన్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని బాపట్ల ఏరియా హాస్పిటల్ సూపర్ండెంట్ డాక్టర్ సిద్ధార్థ తెలిపారు.

# మాలకొండను దర్శించుకున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు

నమస్తే హైదరాబాద్ : పోకూరీ మాల్యాద్రి, మండలంలోని మాలకొండలో కొలువుతీరి ఉన్నశ్రీ మాలాద్రి లక్ష్మీనరసింహస్వామి వారిని ఏం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరావు దర్శించుకుని, తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం, అన్నప్రసాద కేంద్రాన్ని పరిశీలించి, అక్కడ భక్తులకు అందుతున్న సౌకర్యాలను గురించి స్వయంగా అడిగి తెలుసుకుని ఆలయ అధికారులకు పలు సూచనలను చేశారు.



8 నమస్తే హైదరాబాద్ సోమవారం జూన్ 30-2025

# సినిమా



## 22 ఏళ్లుగా సినిమాల్లో.. అమ్మాయిల ఫేవరెట్ హీరో..

సాధారణంగా సినిమా సెలబ్రిటీలంటే పెద్ద పెద్ద భవనాల్లో ఉంటారనుకుంటారు చాలా మంది. అలాగే లగ్జరీ కార్లలో తిరుగుతుంటారనుకుంటారు. ఇక పార్టీలు, ఫంక్షన్లు అంటూ నిత్యం విందులు, వినోదాల్లో మునిగితేలుతుంటారని అభిప్రాయపడుతుంటారు. అయితే అందరి జీవితం ఒకేలా ఉండదన్నట్లు ఈ టాలీవుడ్ హీరోకు కనీసం సొంత ఇల్లు కూడా లేదట. 25 ఏళ్లుగా సినిమా ఇండస్ట్రీలో ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఒక్క ప్రాపర్టీ కూడా కొనుక్కోలేదట. అయితే ఇటీవలే పెళ్లి చేసుకోవడంతో సొంతిల్లు కొనుక్కున్నానంటున్నాడు. ఇంతకీ ఆ హీరో ఎవరనుకుంటున్నారా? అతను మరెవరో కాదు ఒకప్పటి లవర్ బాయ్, హ్యాండ్సమ్ హీరో సిద్ధార్థ్. తమిళ్, తెలుగులో అనేక సినిమాల్లో నటించి హిట్స్ కొట్టిన ఈ హీరో ఒకప్పుడు ఓ రేంజ్ లో వెలిగాడు. అమ్మాయిలకు ఫేవరెట్ హీరో అయిపోయాడు. కానీ ఆ తర్వాత వరుసగా పరాజయాలు పలకరించడంతో కాస్త వెనక బడ్డాడు. అయినా తన ప్రయత్నాలు ఆపడం లేదు. జయాపజయాలతో సంబంధం లేకుండా వరుసగా సినిమాలు చేస్తున్నాయి. సిద్దార్థ్ నటించిన సినిమా జులై 4 రిలీజ్ కానుంది. ఈ సినిమా ఓ మిడిల్ క్లాస్ ఫ్యామిలీ సొంతింటి కల అనే కథాంశంతో తెరకెక్కిస్తున్నారు. ఈ ప్రమోషన్స్ లో భాగంగా సిద్దార్థ్ తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ విషయాల గురించి మాట్లాడాడు. ఇదే సందర్భంగా తన సొంతింటి గురించి మాట్లాడారు. ‘ నేను సినిమా పరిశ్రమకు వచ్చి సుమారు 25 ఏళ్ళు అయింది. నా సగం జీవితం సినిమాల్లోనే గడిపాను. కానీ నేను ఇప్పటివరకు ఒక్క ప్రాపర్టీ కూడా కొనుక్కోలేదు. నాకు సొంత ఇల్లు, ల్యాండ్ లాంటివి ఏమీ లేవు. అయితే ఇటీవలే నాకు పెళ్లి అయి బాధ్యతలు పెరిగాయి అందుకే రెండు నెలల క్రితమే ఒక సొంతిల్లు కొనుక్కున్నాను. అది కూడా నాకు, అదితికి కామన్ గా ఉన్న డ్రీం హౌస్. మా ఇద్దరికి ఒక ఇల్లు ఉండాలని ఆశపడి కొనుక్కున్నాం. పెళ్లి ఎప్పుడు చేసుకుంటాను, ఇల్లు ఎప్పుడు కొంటాను అని మా పేరెంట్స్ ఎదురుచూసేవారు. ఇప్పుడు వాళ్ల కోరికలు తీరాయి’ అని సిద్ధార్థ్ చెప్పుకొచ్చాడు. కాగా కొన్ని నెలల క్రితం హీరోయిన్ అదితి రావు హైదరిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడీ హ్యాండ్సమ్ హీరో.



## వంటల్లో ఈ పిండిని అతిగా వాడుతున్నారా?



కార్న్ స్టార్చ్ (మొక్కజొన్న పిండి) అనేది అనేక వంటకాల్లో, ముఖ్యంగా సూప్‌లు, గ్రేవీలు చిక్కగా చేయడానికి, అలాగే స్వీట్లు, బేకింగ్ ఉత్పత్తులలో ఉపయోగించే ఒక సాధారణ పదార్థం. అయితే, దీనిని అధికంగా వాడటం వల్ల కొన్ని ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చు. అవేంటో చూద్దాం:రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడం:కార్న్ స్టార్చ్ అనేది ప్రాసెస్ చేయబడిన పిండి పదార్థం. ఇందులో ఫైబర్ చాలా తక్కువగా ఉంటుంది. ఇది త్వరగా జీర్ణమై రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను వేగంగా పెంచుతుంది. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు లేదా మధుమేహం వచ్చే ప్రమాదం ఉన్నవారికి అంత మంచిది కాదు.

బరువు పెరగడం:కార్న్ స్టార్చ్‌లో కేలరీలు ఎక్కువగా ఉంటాయి కానీ పోషకాలు (విటమిన్లు, ఖనిజాలు, ప్రోటీన్లు) తక్కువగా ఉంటాయి. దీనిని ఎక్కువగా తీసుకోవడం వల్ల అనవసరమైన కేలరీలు శరీరంలో చేరి బరువు పెరగడానికి దారితీయవచ్చు.గుండె సంబంధిత సమస్యలు:

కార్న్ స్టార్చ్ ఎక్కువగా ప్రాసెస్ చేయబడుతుంది, దీనిలో ఫైబర్ తక్కువగా ఉంటుంది. దీన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ (%హాణూ%) స్థాయిలు పెరిగి గుండె సంబంధిత సమస్యలకు దారితీయవచ్చు.

జీర్ణ సమస్యలు:కార్న్ స్టార్చ్‌లో ఫైబర్ తక్కువగా ఉండటం వల్ల జీర్ణక్రియ మందగించి మలబద్ధకం వంటి సమస్యలు రావొచ్చు. కొంతమందికి, ఇది కడుపు నొప్పి లేదా డయేరియాకు కూడా దారితీయవచ్చు.

పోషకాల లోపం:కార్న్ స్టార్చ్ అనేది ప్రధానంగా పిండి పదార్థం కాబట్టి, ఇందులో విటమిన్లు, ఖనిజాలు, ప్రోటీన్ల వంటి ముఖ్యమైన పోషకాలు తక్కువగా ఉంటాయి. దీనిపై ఎక్కువగా ఆధారపడటం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు అందక పోషకాహార లోపానికి దారితీయవచ్చు.

కార్న్ స్టార్చ్‌ను మితంగా వాడటం వల్ల పెద్దగా సమస్యలు ఉండవు, కానీ దానిని రోజూ అధికంగా తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం. సూప్‌లు లేదా గ్రేవీలు చిక్కగా చేయడానికి కార్న్ స్టార్చ్‌కు బదులుగా శనగపిండి, గోధుమ పిండి, లేదా ఇతర ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలను ఎంచుకోవచ్చు.

## హైడ్రోజన్ వాహనాల నంబర్ ప్లేట్ కలర్ ఏంటో తెలుసా




కేంద్ర ప్రభుత్వం హైడ్రోజన్ ఇంధన వాహనాల కోసం ప్రత్యేక నంబర్ ప్లేట్ వ్యవస్థను ప్రతిపాదించింది. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ శుక్రవారం ముసాయిదా నోటిఫికేషన్ జారీ చేసి ఈ సమాచారాన్ని అందించింది. ఈ ప్రతిపాదన ప్రకారం, ఇప్పుడు హైడ్రోజన్ వాహనాలను గుర్తించడానికి ప్రత్యేక రంగులతో కూడిన నంబర్ ప్లేట్లను ఉపయోగిస్తారు.నంబర్ ప్లేట్ ఎలా ఉండాలి?మంత్రిత్వ శాఖ ప్రతిపాదన ప్రకారం.. వాహనం హైడ్రోజన్-శక్తితో నడిచే వాణిజ్య వాహనం అయితే, దాని నంబర్ ప్లేట్ పైభాగం ఆకుపచ్చగా, దిగువ భాగం నీలం రంగులో ఉంటుంది. దానిపై నంబర్లు పసుపు రంగులో రాసి ఉంటాయి. మరోవైపు వాహనం ప్రైవేట్ ఉపయోగం కోసం అయితే నంబర్ ప్లేట్ పైభాగం ఆకుపచ్చగా, దిగువ భాగం నీలం రంగులో ఉంటుంది. ఇది కాకుండా దానిపై నంబర్లు తెలుపు రంగులో రాసి ఉంటాయి.అదే సమయంలో వాహనం అద్దె క్యాబ్ (ఆన్ రెంట్ టాక్సీ) అయితే, నంబర్ ప్లేట్ పై భాగం నలుపు, దిగువ భాగం నీలం రంగులో ఉంటుంది. దానిపై రాసిన సంఖ్యలు పసుపు రంగులో ఉంటాయి. దీని కోసం మంత్రిత్వ శాఖ సూచనలు, అభ్యంతరాలను కోరింది. ఆ తర్వాత దీనిని అమలు చేయవచ్చు. హైడ్రోజన్ ఇంధన వాహనాలు అంటే ఏమిటి? సాంప్రదాయ పెట్రోల్, డీజిల్‌కు బదులుగా హైడ్రోజన్ వాయువును ఉపయోగించే వాహనాలను హైడ్రోజన్-శక్తితో నడిచే వాహనాలు అంటారు. వీటిని ఇంధన సెల్ ఎలక్ట్రిక్ వాహనాలు (%ఖీజజుఎ%) అని కూడా అంటారు. ఈ వాహనాలు విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి హైడ్రోజన్, ఆక్సిజన్ రసాయన ప్రతిచర్యను ఉపయోగిస్తాయి. ఉద్గారంగా నీటిని మాత్రమే విడుదల చేస్తాయి. దీని అర్థం ఈ వాహనాల వల్ల కలిగే కాలుష్యం దాదాపుగా చాలా తక్కువ.ప్రస్తుతం భారతదేశంలో హైడ్రోజన్ ఇంధనంతో నడిచే వాహనాల సంఖ్య చాలా తక్కువగా ఉంది. టాటా మోటార్స్, టయోటా వంటి కొన్ని ఎంపిక చేసిన ఆటో కంపెనీలు దీనిపై పైలట్ ప్రాజెక్టులను ప్రారంభించాయి. అదే సమయంలో నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ కింద 2047 నాటికి క్లీన్ ఎనర్జీతో నడిచే వాహనాలను ప్రోత్సహించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ దశ భారతదేశంలో హైడ్రోజన్ వాహనాలను గుర్తించడం, ట్రాక్ చేయడం సులభతరం చేస్తుంది. నగరంతో సహా ప్రజలు కూడా పెద్ద ఎత్తున కాలుష్యం నుండి ఉపశమనం పొందుతారు.

## ఆసియా కప్ సమరానికి ముహూర్తం ఫిక్స్!



పహల్గామ్ ఉగ్రవాద దాడికి ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత సైన్యం పాకిస్తాన్‌పై ప్రతీకారం తీర్చుకుంది. పాక్ ను అన్ని విధాలుగా దెబ్బ తీసింది. ఈ చర్యతో ఇరు దేశాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. భారత దేశం చాలా వరకు పాకిస్తాన్ తో సంబంధాలను తెంచుకుంది. ఇప్పుడు దీని ప్రభావం క్రీడల్లోనూ కనిపిస్తోంది. రెండు దేశాల మధ్య ఉద్రిక్తత కారణంగా, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఆసియా కప్ టోర్నమెంట్ నిర్వహణ సందిగ్ధంలో పడింది. అయితే, ఇప్పుడు %ూజజ% అంటే ఆసియా క్రికెట్ కమిటీ ఈ టోర్నమెంట్‌ను నిర్వహించడానికి సిద్ధంగా ఉందని తెలుస్తోంది. మీడియా నివేదికల ప్రకారం, ఆసియా కప్ 2025 టోర్నమెంట్ సెప్టెంబర్ 10 నుండి ప్రారంభం కావచ్చు. 2025 ఆసియా కప్ టోర్నమెంట్ ఆతిథ్య హక్కులు మన దగ్గరే ఉన్నాయి. ఐసీసీ టీ20 ప్రపంచ కప్ 2026 కూడా ఇండియాలోనే జరుగుతుంది. ఆ నేపథ్యంలో, ఆసియా కప్ టోర్నమెంట్ కూడా టి20 ఫార్మాట్ ప్రకారం జరుగుతుంది.ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టోర్నమెంట్‌కు ముందు, రెండు జట్ల మధ్య మ్యాచ్‌లు భారతదేశం-పాకిస్తాన్ క్రికెట్ బోర్డు అనుమతితో మూడవ వేదికలో నిర్వహించాలని నిర్ణయించారు. దీని ప్రకారం, ఛాంపియన్స్ ట్రోఫీ పాకిస్తాన్ లో నిర్వహించినప్పటికీ టీమిండియా అన్ని మ్యాచ్‌లు యూఏఈలో జరిగాయి. ఇప్పుడు ఆసియా కప్ 2025 ను కూడా అలాగే నిర్వహించవచ్చని తెలుస్తోంది. దీని ప్రకారం పాక్ తమ మ్యాచ్‌లను యూఏఈలో ఆడనుంది. కానీ ఇప్పుడు మ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య రాజీకీయ ఉద్రిక్తలు మరింత పెరిగాయి. దీంతో ఈ మెగా టోర్నీలో పాకిస్తాన్ పాల్గొంటుందా? ఒకవేళ పాల్గొన్న భారత్ దాయాది జట్టుతో ఆడుతుందా అన్నది ఇంకా ప్రశ్నార్థకంగానే ఉంది. ఈ విషయాలపై మరి కొన్ని రోజుల్లో క్లారిటీ వచ్చే అవకాశముంది. ఆసియా కప్ టోర్నమెంట్‌లో భారతదేశం, పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ మరియు %ఖూజు% అనే 6 జట్లు పాల్గొంటాయి. అయితే, జూలై మొదటి వారంలో దీనికి సంబంధించి నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోది. అదే సమయంలో టోర్నమెంట్ షెడ్యూల్ ప్రకటించబడుతుందని కూడా చెబుతున్నారు. ఆసియా కప్ 2023 టోర్నమెంట్‌ను హైబ్రిడ్ మోడల్ ప్రకారం నిర్వహించారు. ఆ సమయంలో, పాకిస్తాన్ టోర్నమెంట్‌కు ఆతిథ్యం ఇచ్చింది. కానీ భారతదేశం అన్ని మ్యాచ్‌లను శ్రీలంకలో ఆడింది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..